సమాజ మార్పునకు నాటకాలు దోహదం

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నాటకోత్సవాలను ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

మిర్యాలగూడ, మార్చి 30 : నాటకాలు సమాజ మార్పునకు ఎంతో దోహదపడుతాయని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. పట్టణంలోని కేసీఆర్ కళాభారతి మినీ రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి పద్య, సాంఘిక నందిని నాటకోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. నాటకోత్సవాలను ఎమ్మెల్సీ ప్రారంభించి మాట్లాడారు. నాటికలు సమాజ మార్పునకు తోడ్పడేలా, నేటి యువతకు విలువలపై అవగాహన కల్పించే విధంగా ఉండాలని అన్నారు. నాటకోత్సవాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్‌టీఆర్ జిల్లా వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వారు 'రాత' అనే సాంఘిక నాటకాన్ని, బాపట్ల శ్రీవిఘ్నేశ్వర నవ్యకళా సమితి 'మనోరమ' అనే పద్య నాటకాన్ని, గుంటూరు జిల్లా శ్రీఅమృత లహరి థియేటర్స్ వారు 'నాన్న నేను వచ్చేస్తా' అనే సాంఘిక నాటకాన్ని, హైదరాబాద్‌కు చెందిన గోవాడ క్రియేషన్స్ వారు 'మూల్యం' అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. ప్రేక్షకులు నాటకాలను తిలకించి కళాకారులను ప్రోత్సహించారు.

కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్షులు బోయినపల్లి భుజంగరావు, గ్యార సాయి, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణశర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, కాంగ్రెస్ నాయకుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పయ్యావుల శ్రీనివాస్‌రావు, బాపనయ్య, రాఘవయ్య పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట (దేవరకొండ), మార్చి 30 : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. మైనార్టీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డిండి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో చలివేంద్రాలను పాదచారులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జాలె సర్సింహారెడ్డి, నాయకులు ఎంఏ సిరాజ్‌ఖాన్, లోకసాని శ్రీధర్‌రెడ్డి, కిన్నెర హరికృష్ణ, కొర్ర రాంసింగ్‌నాయక్, రమేశ్ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

మాల్ : నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. చింతపల్లి మండలం గొడకొండ్లలోని వేంకటేశ్వరనగర్‌లో గల వేంకటేశ్వర గుట్టపైన అలివేలుమంగ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఆయన పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పూజల్లో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ స్వామివారి అనుగ్రహం పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండూరి భవాని, ఆలయ కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్, వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ చైర్మన్ అంగిరేకుల గోపాల్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే మందుల సామేల్

శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, మార్చి 30 : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని మనిమద్దె గ్రామంలో పునఃప్రతిష్ఠించిన శివాలయంలో మూడ్రోజుల పాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎమ్మెల్యే పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. అదేవిధంగా శివాలయంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లింగాల లక్ష్మయ్య, యల్లయ్య, రామచంద్రు పాల్గొన్నారు.

వేసవిలో నర్సరీలను కాపాడాలి : ఎంపీడీఓ

మిర్యాలగూడ రూరల్, మార్చి 30 : గ్రామాల్లో నర్సరీలపై కరువు ఛాయ పడకుండా కాపాడాలని ఎంపీడీఓ శేషగిరిశర్మ అన్నారు. మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న నర్సరీలోని మొక్కలను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. వేసవిలో క్రమం తప్పకుండా మొక్కలను నీరు అందిచాలని, లేత మొక్కలకు ఎండ తగలకుండా షేడ్‌నెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. మొలకెత్తిన బ్యాగుల్లో తిరిగి గింజలను విత్తాలని, వంద శాతం మొక్కలు బతికేలా కృషి చేయాలని అన్నారు. అనంతరం కంపోస్ట్ సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించి ఎరువు తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కంపోస్టు షెడ్‌లో ఖాళీగా ఉన్న అరలో కంపోస్టు ఎరువు తయారీ చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి జ్యోతిని ఆదేశించారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి విజయ్, పద్మ ఉన్నారు.

శాస్త్ర స్కూల్ వార్షిక వేడుకల్లో పాల్గొన్న జబర్దస్త్ టీమ్ సభ్యులు

నకిరేకల్‌లో జబర్దస్త్ టీమ్ సందడి

నకిరేకల్, మార్చి 30 : పట్టణంలో శనివారం రాత్రి జబర్దస్త్ టీమ్ సందడి చేసింది. శాస్త్ర స్కూల్ 4వ వార్షికోత్సవ వేడుకలు పట్టణంలోని మినీ స్టేడియంలో అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ హాజరై మాట్లాడారు. జబర్దస్త్ టీమ్ సభ్యులు హైపర్ ఆది, రైజింగ్ రాజు, శాంతిస్వరూప్, దొరబాబు, కెవ్వు కార్తిక్ తమ మాటలు, నటనతో అందరినీ కడుపుబ్బా నవ్వించారు. అంతకుముందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★Experienced Supervisors Needed. 1 year of Waterproofing Experience Required. Contact: Jaya Bharathi Constructions at 8790508663.
NT-10287-All

WANTED
★సూర్యాపేట వాసులకు శుభవార్త! 17 సం॥ల అనుభవం ఉన్న రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ అవకాశం. Commission Basis. సూర్యాపేటలో జరుగబోవు పబ్లిక్ ఫంక్షన్‌కి స్వాగతం. For Free Entry Passes Call: 7287959582.
NT-10290

PLOT FOR SALE
★7th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడం మరియు ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో సమస్త తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు మరిన్ని మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా. చర్లపల్లి, మండ నల్లగొండ.
నల్లగొండ : 9182777628 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | కోదాడ : 9182777059 | మిర్యాలగూడ : 9182777059
కరీంనగర్ : 9182777100 | కొత్తగూడెం : 9182777100

ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం 5లక్షల మెట్రిక్ టన్నులు

- జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు

కట్టంగూర్ : అయిటిపాములలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు

కట్టంగూర్, మార్చి 30 : జిల్లా వ్యాప్తంగా 370 కేంద్రాలు ఏర్పాటు చేసి 5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని అయిటిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో 180 పీఏసీఎస్, 175 ఐకేపీ, 15 ఎఫ్‌పీఓ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. 1.20కోట్ల గన్నీ బ్యాగులను కేంద్రాలకు అందించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు యాసంగిలో ఏప్రిల్ 1నుంచి కేంద్రాలను ప్రారంభించాల్సి ఉండగా రైతులు ఇబ్బందులు పడకుండా మార్చి 25 నుంచే ప్రారంభించామన్నారు. ఇప్పటికే 25 కేంద్రాలను అధికారులు ప్రారంభించారని తెలిపారు. క్వింటా ధాన్యానికి 67 కిలోల పచ్చి బియ్యం, 68 కిలోల బాయిల్డ్ రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉన్నదన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకొని తాలు లేకుండా కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కేంద్రాల్లో మంచినీరు, టెంటు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్‌రావు, డీసీఓ కిరణ్‌కుమార్, డీసీఓ కార్యాలయ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, సివిల్ సప్లయ్ డిప్యూటీ తాసీల్దార్ రాచకొండ జ్యోతి, క్లస్టర్ అధికారి సురేశ్, వ్యవసాయ అధికారి శివరాం, పీఏసీఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాలలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చిట్యాల : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీసీఓ కిరణ్ కుమార్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మంచినీరు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయడంతోపాటు ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మచారి, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి నాగరాజు, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, నరేశ్, యాదయ్య, మధు పాల్గొన్నారు.

జిల్లాలో 370 కొనుగోలు కేంద్రాలు

నల్లగొండ : జిల్లా వ్యాప్తంగా 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డీఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. నల్లగొండ సమీపంలోని బత్తాయి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు.

మార్కెట్‌కు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి

- విలేకరుల సమావేశంలో డీఏఓ శ్రవణ్‌కుమార్

నల్లగొండ, మార్చి 30 : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్‌కుమార్ రైతులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పక్వానికి రాని ధాన్యం తీసుకురావద్దని, మట్టి, రాళ్లు, పెళ్లలు, చెత్త, తాలు లేకుండా చూడాలన్నారు. తేమ 17శాతం మించకుండా ఉండాలని, ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కందులు క్వింటాకు రూ.7వేలు, పెసర్లు రూ.8,558, వేరుశనగ రూ.6,377 చొప్పున మద్దతు ధర ఇస్తుందన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి తమ ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకురావాలని సూచించారు. ఒకవేళ మద్దతు ధర రాకుంటే వ్యవసాయ, సివిల్ శాఖలకు సమాచారం అందించాలన్నారు.

జిల్లా సరిహద్దుల్లో పకడ్బందీగా తనిఖీలు

- ఇప్పటికే 7.80కోట్ల విలువైన మద్యం, నగదు స్వాధీనం
- జిల్లా ఎస్పీ చందనాదీప్తి

పదవీ విరమణ పొందిన పోలీసులను సన్మానిస్తున్న ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి, మార్చి 30 : పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైప్పటి నుంచి జిల్లాలో అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లాల చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేస్తున్నామని ఎస్పీ చందనాదీప్తి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నగదు, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణా జరుగకుండా నిత్యం నిఘా పెడుతున్నట్లు తెలిపారు. తనిఖీల సమయంలో అవకతవకలకు తావు లేకుండా వీడియో చిత్రీకరణ ద్వారా నగదు, మద్యం సీజ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 7,19,79,971 విలువ గల నగదు, మద్యం, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉంటే సీ-విజిల్, టోల్‌ఫ్రీ నెంబర్ 1950కు తెలియజేయాలని, సీ-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని, సువిధ యాప్ ద్వారా అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లాల్సి వస్తే కచ్చితమైన ఆధారాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఫిర్యాదుల కమిటీ ద్వారా సరైన సాక్ష్యాలు చూపించిన తర్వాత విడుదల చేస్తారని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా బందోబస్తు ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.

పదవీ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి సన్మానం

జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎస్ఐగా పనిచేస్తున్న ఎండీ జహంగీర్, ఆర్మ్‌డ్ రిజర్వ్‌డ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.గోర్యా నాయక్ ఆదివారం పదవి విరమణ చేయనున్నందున శనివారం ఎస్పీ చాంబర్‌లో సత్కరించారు. అనంతరం వారికి అందవలసిన ఆర్థిక సదుపాయాలను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ ఐలు సూరప్ప నాయుడు, సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి రథచక్రాల పురస్కారాలు అందజేత

ప్రగతి రథచక్రాల మాస పురస్కారాలను అందిస్తున్న డీఎం పాల్, సీఐ భారతిబాయి

మిర్యాలగూడ టౌన్, మార్చి 30 : ఆర్టీసీ మిర్యాలగూడ డిపోలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రగతి రథచక్రాల మాస పురస్కారాలను డిపో మేనేజర్ పాల్ సీఐ భారతి బాయితో కలిసి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది ప్రతిఒక్కరూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సంస్థకు అధిక ఆదాయాన్ని రాబట్టి డిపోను రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో నిలుపాలని కోరారు. పురస్కారాలు అందుకున్న వారిలో వెంకటేశ్వర్లు, జానకిరాములు, చంద్రకళ, లక్పతి, పర్వీన్, జనార్దన్, నారాయణ ఉన్నారు. అనంతరం డిపోలో పనిచేసే సిబ్బందికి నిత్యం చల్లని మజ్జిగ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తిరుమలగిరి (సాగర్), మార్చి 30 : విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించనున్నందున మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఎం.సౌజన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ అల్వాల, 33/11కేవీ నెల్లికల్ సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 7నుంచి 9గంటల వరకు అల్వాల, శ్రీరాంపూర్, పెద్దబావితండా, అల్వాలతండా, నెల్లికల్, చింతలపాలెం, గోడుమడక, చెన్నాయిపాలెం, బట్టువెంకన్నబాయి తండా, పిల్లిగుండ్లతండా, ఎర్రచెరువుతండా, చెంచువాని తండా, సపావత్‌తండా, నాయకునితండా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

ఊట్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో..

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని ఊట్లపల్లి 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న ఊట్లపల్లి, యాద్గార్‌పల్లి, కాల్వపల్లి, కాల్వపల్లి తండా, ఎర్రావులపాడ్ గ్రామాల్లో ఆదివారం ఉదయం 9నుంచి 11 గంటల వరకు విద్యుత్ పరఫరా నిలిపి వేయబడుతుందని ట్రాన్స్‌కో రూరల్ ఏఈ అమర్‌సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

రాజ్యాంగ పరిరక్షణకు బీజేపీని ఓడించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి

నకిరేకల్, మార్చి 30 : ప్రజాస్వామ్యం నిలబడాలన్నా, రాజ్యాంగాన్ని, ప్రజల సంపదను కాపాడుకోవాలన్నా బీజేపీని తప్పకుండా ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి ఖిలాపై ఈసారి ఎగిరేది ఎర్రజెండానే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలను అవకాశవాదులు, పార్టీ ఫిరాయింపుదారులు.. నీతి నిజాయితీకి కట్టుబడిన వారి మధ్య పోటీగా చూడాలన్నారు. మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే ప్రజాస్వామ్య పాలన ఉండబోదని హెచ్చరించారు. ఐక్యంగా ఉండి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వామపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తీగల సాగర్, పోతినేని సుదర్శన్, జిల్లా నాయకులు కందాల ప్రమీల, వీరేల్లి వెంకటేశ్వర్లు, వెంకట్‌గౌడ్, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా రన్ ఫర్ జీసెస్

రామగిరి, మార్చి 30 : యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ వైఎంసీ ఆధ్వర్యంలో శనివారం నల్లగొండలో రన్ ఫర్ జీసెస్ నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి నుంచి పలు ప్రాంతాల మీదుగా గడియారం సెంటర్ వరకు రన్ నిర్వహించగా క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీని క్రిస్టియన్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు రేఖల భద్రాద్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాదర్స్, క్రిస్టియన్ నాయకులు, క్రిస్టియన్లు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న క్రిస్టియన్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు రేఖల భద్రాద్రి

రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న ఆ సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ ప్రమీల

సాగులో రాణిస్తున్న మహిళా రైతులు

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్

నకిరేకల్, మార్చి 30 : వ్యవసాయంలో పురుషులతో సమానంగా మహిళా రైతులు రాణిస్తున్నారని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్ అన్నారు. పట్టణంలోని కేఆర్ ఆడిటోరియంలో రైతు సంఘం జెండాను సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన మహిళా రైతుల రాష్ట్ర సదస్సులో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలకంటి రంగారెడ్డి మాట్లాడారు. అనంతరం మహిళా రైతు సమస్యలపై పలు తీర్మానాలు చేశారు. సదస్సులో రైతు సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశ్, కొప్పుల రజిత, కంచర్ల ఊర్మిళ, స్థానిక నాయకులు మర్రి వెంకటయ్య, లక్ష్మి, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ పర్యటన ప్రాంతాల పరిశీలన

కేసీఆర్ పర్యటన ప్రాంతాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

వేములపల్లి, మార్చి 30 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం పర్యటించనున్న ప్రాంతాలను మాజీ మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం పరిశీలించారు. మండలంలోని ఆమనగల్లు, రావులపెంట, మొల్కపట్నం, శెట్టిపాలెం గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించడానికి మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 3:30గంటలకు రానున్నందున ఆ ప్రాంతాల్లో వారు పర్యటించి వివరాలు సేకరించారు. వారి వెంట బీఆర్ఎస్ స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

నేడు మిర్యాలగూడకు కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, మార్చి 30 : మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదివారం రానున్నారని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా సూర్యాపేట నియోజకవర్గంలో ఎండిన పంటలను పరిశీలిస్తారని, అక్కడి నుంచి మధ్యాహ్నం 3:30 గంటలకు వేములపల్లి మండలంలోని ఆమనగల్లు, రావులపెంట, మొల్కపట్నం, శెట్టిపాలెం గ్రామాల పరిధిలో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రిపాలెం, శ్రీనివాస్‌నగర్, తుంగపహాడ్ గ్రామాల్లో ఎండిన పొలాలను పరిశీలించి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి వెళ్తారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ నాయకుడు యూసుఫ్‌కు పరామర్శ

దామరచర్ల, మార్చి 30 : మూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకుంటున్న బీఆర్ఎస్ మండల నాయకుడు ఎండీ యూసుఫ్‌ను మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు శనివారం పరామర్శించారు. హైదరాబాద్‌లో చికిత్స పొందివాడపల్లికి వచ్చిన ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. యూసుఫ్ త్వరగా కోలుకొని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు కె.వీరకోటిరెడ్డి, ఆంగోతు హాతీరాం ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

ముషంపల్లిలో ఎండిన పొలాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ, మార్చి 30 : పంటలు ఎండిపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముషంపల్లి గ్రామంలో ఎండిన వరి పొలాలను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నల్లగొండ నియోజ